***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రసారార్థం/ప్రచురణార్థం :

విజయవాడ,

తేదీ : ఏప్రిల్ 12, 2016.

## అరెస్టు చేసిన సిపియం నేతలను వెంటనే విడుదలచేయాలి.

విలీన మండలాల్లో బుధవారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈరోజు సిపియం నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని వామపక్షపార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబూరావు, చింతూరు మండలకేంద్రంలో ఈరోజు ఉదయం బస్సు దిగడంతోనే పోలీసులు అరెస్టు చేసి స్టేషనులో నిర్భందించారు. వీరితోపాటు మాజీ జెడ్పీటిసి సభ్యులు కుంజా సీతారామయ్య, సిపియం పార్టీ మండల సహాయ కార్యదర్శి పల్లపు వెంకన్న తదితరులను అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్ళినా ఆ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నవారిని అకారణంగా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాయడమే. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతోనే అక్రమ అరెస్టులు జరగడం అన్యాయం.

ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించకుండా సమస్యల గురించి ప్రశ్నించేవారిని అరెస్టులు చేయడం పరిష్కారం కాదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యహక్కులపై జరుగుతున్నదాడిని ప్రజాతంత్రవాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**పి.మధు**
సిపిఐ(యం)

**కె.రామకృష్ణ**
సిపిఐ

సం/-
**వై.సాంబశివరావు**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**గుర్రం విజయకుమార్**
సిపిఐ(యంఎల్)

సం/-
**యం.వెంకటరెడ్డి**
యంసిపిఐ(యు)

**ఎన్.మూర్తి**
సిపిఐ(యంఎల్)లిబరేషన్

సం/-
**చిట్టిపాటి వెంకటేశ్వర్లు**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**బి.ఎస్ అమర్ నాథ్**
యస్‌యుసిఐ(సి)

**పి.వి.సుందరరామరాజు**
ఫార్వర్డ్‌బ్లాక్

**జానకి రాములు**
ఆర్‌యస్‌పి